క్లుప్తంగా

త్వరలో 'డబుల్' ప్రవేశాలు



డబుల్ బెడ్ రూంలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇళ్లలో త్వరలోనే ప్రవేశాలు జరుగనున్నట్లు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్‌రూంలను మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మంత్రి ఓఎస్‌డీ బాలరాజుతో కలిసి పరిశీలించారు. పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న వైశ్య సదనంను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్, రాజు, మున్సిపల్ అధికారులు వీర ప్రతాప్, ప్రేరణ, మహేష్, రంజిత్, యాదగిరి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండలం మోతె నుంచి మిరుదొడ్డి మండలం కాసులాబాద్, మిరుదొడ్డి మీదుగా సిద్దిపేటకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు. శుక్రవారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్‌లు సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుముఖేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలా రోజులుగా మోతె, కాసులాబాద్, మిరుదొడ్డి మీదుగా ఆర్టీసీ బస్సు నడవక విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్పందించిన ఆర్టీసీ డీఎం సోమవారం నుంచి బస్సును పునఃరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా ఫొటోగ్రాఫర్ల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా శ్రీకాంత్, కోశాధికారిగా భాస్కర్ కార్యదర్శిగా చారిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

సిద్దిపేటకమాన్: హైదరాబాద్ సరూర్‌నగర్‌లో మే 7న జరిగే తెలంగాణ భరోసా సభకు సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం సిద్దిపేట అంబేడ్కర్ సర్కిల్‌లో బీఎస్పీ నాయకులు ఆవిష్కరించారు. సభకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

జెడ్పీ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి



హుస్నాబాద్‌రూరల్: జిల్లెలగడ్డలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి

హుస్నాబాద్‌రూరల్: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జెడ్పీ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెలగడ్డలో ఎంపీపీ లకావత్ మానసతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవొద్దని, కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించాలని సూచించారు. గాంధీనగర్‌లో విశాలపరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని, సర్పంచ్‌లు లావుడ్య స్వరూప, దుండ్ర భారతి, పోలవేని లత పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు, దూళ్మిట్ట మండలాల పరిధిలోని తోర్నాల, బెక్కల్, కొండాపూర్, కూటిగల్, రేబర్తి, గాగిళ్లపూర్, నర్సాయిపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఏపీఎం బిక్షపతి, సీఈఓ శ్రీధర్, పీఏసీఈ డైరెక్టర్ మల్లేశం, సర్పంచ్‌లు లలిత, రాజమ్మ, కృష్ణవేణి, చంద్రమౌళి ఉన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని అచ్చుమాయిపల్లి, పర్సరాంనగర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఎంపీటీసీ రాంరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ దేవరాజ్ పాల్గొన్నారు.

మహిళల భద్రతే లక్ష్యం



అవగాహన కల్పిస్తున్న షీటీమ్ సభ్యులు

హుస్నాబాద్: మహిళల భద్రతకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని ఏఎస్ఐ మల్లేశం అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల ఆర్పీలకు మహిళా చట్టాలు, భరోసా, స్నేహిత సహాయ కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఐదుగురు సిబ్బంది ఒక టీమ్‌గా ఏర్పడి పాఠశాలలు, కళాశాల వద్ద గస్తీ నిర్వహిస్తారని, ఎవరైనా వేధిస్తే భయపడకుండా షీటీం సభ్యులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ మహిళా భద్రతకు ఏర్పాటు చేసిన షీటీం, భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, మహిళలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం నిలిపివేత

హుస్నాబాద్: వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని తెలిపారు. నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 29నుంచి నిలిపివేస్తున్నామని, రైతులు పంటను మార్కెట్‌కు తీసుకురావొద్దని పేర్కొన్నారు.

అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



సర్టిఫికెట్లతో చిన్నారులు, సర్పంచ్ జయంతి

కొండపాక(గజ్వేల్): పిల్లలు చదువుకు అలవాటు పడేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు దోహదపడుతాయని సర్పంచ్ పొల్కంపల్లి జయంతి అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కుకునూరుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పిల్లల ఎదుగుదల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, సీడీపీఓ శారద, సూపర్‌వైజర్ మాధవి, ఏఎన్ఎం పద్మావతి, టీచర్లు భాగ్యలక్ష్మి, పరిపూర్ణ, భాగ్య, కుమారి, నాయకులు కృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.

నవోదయ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



దుబ్బాక: పరిశీలిస్తున్న ఎంఈఓ ప్రభుదాస్

దుబ్బాక/మిరుదొడ్డి(దుబ్బాక): శనివారం నిర్వహించనున్న నవోదయ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దుబ్బాకలో పట్టణంలో పరీక్ష కేంద్రాన్ని, మిరుదొడ్డిలో నవోదయ పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ జోగు ప్రభుదాస్ శుక్రవారం పరిశీలించారు. దుబ్బాకలో 168 మంది, మిరుదొడ్డిలో 104 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్ కార్డును తీసుకుని రావాలని సూచించారు.

హుస్నాబాద్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలను ఎంఈఓ దేశిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష ఉంటుందన్నారు. మండలంలో మొత్తం 334 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

దుబ్బాక: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలో దుర్గమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. మండలం తిర్మలాపూర్‌లో పర్యటించి, గ్రామంలో హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. హైమద్‌నగర్ నుంచి తిరుమలాపూర్, వడ్డేపల్లి వరకు రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాలను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బావిని సొంత ఖర్చులతో పూడ్చివేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ ఉత్సవాలు



దుబ్బాక: నెత్తిన బోనాలతో మహిళలు

దుబ్బాక: పట్టణంలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ దేవతలు మహంకాలమ్మ, కోట మైసమ్మ, కట్ట మైసమ్మ, మారెమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ తల్లికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాలు తీశారు. పోతురాజుల విన్యాసాలు, బైండ్లోల డప్పు చప్పుల నడుమ ఉత్సాహంగా కొనసాగింది. సాయంత్రం పెద్దమ్మ తల్లికి పుట్ట బంగారం తీసుకువచ్చే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాడబోయిన రాజు, రాములు, రవీందర్, మల్లయ్య, నర్సయ్య, శ్రీకాంత్, మునీందర్ తదితరులున్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని పెద్దమ్మ పెద్దిరాజుల ఆలయ 2 వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం పెద్దమ్మకు మహిళలు బోనాలు సమర్పించారు. పట్టణంలోని గణేష్‌నగర్, గాంధీ నగర్, సుభాష్‌కాలనీ, ప్రశాంత్‌నగర్ నుంచి ముదిరాజ్ మహిళలు భారీగా తరలి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకులు నృత్యాలు అలరించాయి. శనివారం శ్రీ పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణంతో ఉత్సవాలు ముగుస్తాయి.

సంక్షిప్త వార్తలు

◆ **హోంమంత్రి వ్యాఖ్యలు సరికాదు**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లింల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటన చేయడం సరికాదని టీపీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఖలీమొద్దీన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే రిజర్వేషన్లు కల్పించారని, ఈ విషయాన్ని హోం మంత్రి గమనించాలన్నారు. రాజకీయాల కోసం వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే దేశంలో అశాంతికి దారితీస్తుందని విమర్శించారు.

◆ **పరామర్శ**

గజ్వేల్: జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకుల దేవేందర్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

కొండపాక(గజ్వేల్): హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుకునూరుపల్లి మండలం లకుడారంకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కానుగుల యాదగిరిని శుక్రవారం బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య పరామర్శించారు. ఆయనతో నాయకులు చంద్రం, కరుణాకర్‌చారి, పత్తిరి రాము తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సాయం**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన ఆటో డ్రైవర్ బొగ్గుల రాములు కుటుంబాన్ని శుక్రవారం రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవేందర్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, మాజీ సర్పంచ్ బోడపట్ల శివ పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.10వేలు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనుకయ్య, ఆత్మ కమిటీ డైరెక్టరు పాల శంకర్, వార్డు సభ్యులు కొంతం రాజు, కనుకయ్య, నాయకులు గౌటి అనిల్, రాచకొండ కనుకయ్య, భూరమైన నర్సింలు, కొంతం రవి తదితరులు పాల్గొన్నారు.

◆ **పంటల పరిశీలన**

కొండపాక(గజ్వేల్): వడగండ్లతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విరుపాక్ష శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కుకునూరుపల్లిలో పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ్మాచారి, నాయకులు వీరేశంతో కలిసి మాట్లాడారు. ఈదురు గాలులకు మామిడి, కూరగాయలు, బొప్పాయి తోటలు తీవ్రంగా పాడయ్యాయని, సర్వే చేసి సరైన పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో నంగి కనుకయ్య, సత్యంగౌడ్, చందు పాల్గొన్నారు.

◆ **పనులు త్వరగా పూర్తి చేయాలి**

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని 3వ వార్డులో చేపట్టిన అంబేడ్కర్ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కౌన్సిలర్ మంగోలు చంటి కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. శుక్రవారం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు.

◆ **పరిహారం అందేలా చూస్తాం**

మిరుదొడ్డి(దుబ్బాక): వడగండ్లతో నష్ట పోయిన రైతులకు పరిహారం అందేలా చూస్తామని ఎంపీపీ గజ్జెల సాయిలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... నష్టంపై మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి వివరించి, పరిహారం అందేలా చూస్తానన్నారు. రైతులు అధైర్య పడొద్దని, నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, నాయకులు అలీం తదితరులు పాల్గొన్నారు.

◆ **సీసీ రోడ్డు పనులకు భూమిపూజ**

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి మాడలేశ్వర స్వామి గుడి వరకు రూ.16 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎంపీటీసీలు సుతారి నర్సింహులు, ధర్మారం లక్ష్మి శుక్రవారం భూమి పూజ చేశారు. రజక సంఘం నాయకుల వినతి మేరకు రోడ్డు నిర్మాణానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కపల్లి కనకయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ధర్మారం బాబు, నాయకులు గొల్ల రాములు, సిద్దాల సత్తయ్య, మల్లయ్య, కనకయ్య, ఎల్లయ్య, నగేష్, రజక సంఘం నాయకుడు యాదగిరి పాల్గొన్నారు.

◆ **దుప్పులు అందజేత**

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం చౌదరిపల్లిలోని టీఎస్ఎన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ గణేష్ తన తల్లి లక్ష్మీనర్సమ్మ స్మారకార్థం శుక్రవారం ఎస్సీ సంఘానికి దుప్పులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, శ్రీనివాస్ గుప్తా, రామచంద్రారెడ్డి, బాలరాజు, లక్ష్మయ్య, ఎల్లం పాల్గొన్నారు.

◆ **బీజేపీలో చేరికలు**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని గొల్లకుంటకు చెందిన కాంగ్రెస్ మాజీ గ్రామ అధ్యక్షుడు పోతరబోయిన రాజు, తదితరులు శుక్రవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికలో హుస్నాబాద్ గడ్డపై కషాయం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, మండలాధ్యక్షుడు గొల్లపెల్లి వీరాచారి ఉన్నారు.


◆ **ముగిసిన అంత్యక్రియలు**

తొగుట(దుబ్బాక): కరెంట్ షాక్‌కు గురై చికిత్స పొందుతూ మృతిచెందిన బుచ్చక్క మహేందర్ అంత్యక్రియలు శుక్రవారం బండారుపల్లిలో నిర్వహించారు. విధి నిర్వాహణలో భాగంగా ఈ నెల 3న మెట్టు సబ్ స్టేషన్ సమీపంలో మరమ్మతు చేస్తుండగా మహేందర్‌కు ప్రమాదశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. 25రోజుల పాటు చికిత్స పొంది గురువారం మృతిచెందాడు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించగా గ్రామస్తులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు, దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు.

◆ **దళిత జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

గజ్వేల్‌రూరల్: దళిత జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని డీడబ్ల్యూజేఎస్ జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం పేర్కొన్నారు. డీడబ్ల్యూజేఎస్ ఏడాది పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. జనార్దన్, ప్రభుదాస్, కిరణ్, చంద్రం, నర్సయ్య, కృష్ణ, శివదాస్, స్వామి, అశోక్, రామస్వామి, కరుణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్

సిద్దిపేటఅర్బన్: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వంగ సవిత అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో శుక్రవారం శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం మాట్లాడుతూ నేత్ర సమస్యలు ఉన్న వారు పరీక్షలు చేయించుకుంటే ఉచితంగా అద్దాలు అందిస్తారని తెలిపారు. అనంతరం సర్పంచ్ రవీందర్ గౌడ్‌తో కలిసి స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంపీఓ శ్రీనివాసరావు, సర్పంచ్ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ స్రవంతి ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు తుపాకుల బాల్‌రంగం, పంచాయతీ కార్యదర్శి బాబు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

◆ **పరీక్షలు చేయించుకోవాలి**

సిద్దిపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల ప్రభుత్వంగా మారిందని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్ అన్నారు. శుక్రవారం తోర్నాల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కంటి సమస్యతో బాధపడేవారు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఉచితంగా పరీక్షలు చేసి, అద్దాలు కూడా అందిస్తారని పేర్కొన్నారు. గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవయ్య, వైస్ఎంపీపీ యాదయ్య, ఓఎస్‌డీ బాల్‌రాజు, ఎంపీడీఓ సమ్మిరెడ్డి, ఎంపీఓ హరి, తదితరులు పాల్గొన్నారు.